


గురువారం 30 ఏప్రిల్ 2026 పేజీలు : 8

## బిజెపిని నష్టపరిచాలని చూస్తే సహించేది లేదు -- చట్టపరంగా ఎదుర్కొంటాం

**నగునూరి వెంకూటేశ్వర గౌడ్, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు**



బిజెపిని నష్టప రిచాలని చూస్తే సహించేది లేదని, చట్టపరంగా ఎదుర్కొం టామని భారతీయ జనతా పా ర్టీ మంచిర్యాల జిల్లా అధ్య క్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈరోజు ఒక వార్త దినపత్రికలో (ప్రజా జ్యోతి కాదు) "మున్సిపల్ ఎన్నికల ఫండ్ ఏమైంది?" అనే హెడ్డింగ్‌తో భారతీయ జనతా పార్టీని టార్గెట్ చేస్తూ ఒక వార్త ప్రచురించడం జరిగింది.



## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, మంచిర్యాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పరిశీలకులు ఆర్. దశరథ్ అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉప పాలనాధికారి చంద్రకళలతో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ శాతాన్ని పెంపొందించడం అత్యవసర మని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 2002 ఓటర్ల జాబితాలు అధికారిక వెబ్‌సైట్లు మరియు ఓటర్ సర్వీస్ పోర్టల్ లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు.



## అభ్యాస పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు 'షీ టీమ్స్'పై అవగాహన సదస్సు




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ "ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళిక"లో భాగంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో జిల్లాలో మహిళలు, పిల్లల భద్రతపై ఆరు రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## అధిక పంట దిగుబడికి రైతులు మెలకువలు పాటించాలి



జిల్లాలో వ్యవసాయ సాగులో అధిక పంట దిగుబడి సాధించేందుకు రైతులు తప్పనిసరిగా మెలకువలు పాటించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సన్నరకం వడ్ల సాగుపై రైతులు మరింత దృష్టి సారించేలా అధికారులు ప్రోత్సహించాలని ఆదేశించారు.

## గల్ఫ్ కార్మికునికి ఆర్థిక సహాయం అందజేత



**జన్నారం,ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి)** కామన్‌పల్లి గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు వంగల సుధాకర్‌కు కామన్‌పల్లి గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో రూ.6,400 ఆర్థిక సహాయం అందజేశారు.దుబాయ్‌లో పనిచేస్తున్న సుధాకర్ ప్రమాదవశాత్తు కాలు విరిగి కంపెనీ సహాయంతో ఇండియాకు తిరిగి వచ్చారు. అనారోగ్య పరిస్థితులతో నడవలేని స్థితిలో ఉన్న సుధాకర్‌కు మానవత్వంతో స్పందించిన కామన్‌పల్లి గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి రూ.6,400 రూపాయలు సేకరించి ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా సుధాకర్ కుటుంబ సభ్యులు గల్ఫ్ కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకుడు జనుగురు నాగరాజ్, అధ్యక్షుడు జాడి కిరణ్, సభ్యులు వంగల శేఖర్, చాట్ల తిరుపతి, జనుగురు వెంకటేష్, సత్తన్న, కొలిమికుంట లక్ష్మీపతి ఉన్నారు.

## ఎస్ఎస్సీ ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిన రాఘవేంద్ర విద్యా సంస్థలు







**జన్నారం,ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి)** బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో రాఘవేంద్ర విద్యా సంస్థలు 100శాతం ఉత్తీర్ణత సాధించిందని రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ అన్నారు.రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌కు చెందిన కాశెట్టి వైష్ణవి 600 మార్కులకు గాను 573 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఈ పాఠశాలలో పరీక్ష రాసిన 44 మంది విద్యార్థులకు గాను 44 మంది 100% ఉత్తీర్ణత సాధించారు. వారిలో 34 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి ప్రతిభ చాటారు.అలాగే రాఘవేంద్ర జయరాణి హై స్కూల్‌కు చెందిన కండ్లె హర్షిత 600 మార్కులకు 577 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. ఈ పాఠశాలలో పరీక్ష రాసిన 14 మంది విద్యార్థులకు గాను 14 మంది 100% ఉత్తీర్ణత సాధించారు.ఈ విజయం సాధించిన విద్యార్థులను రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత ఎర్ర చంద్రశేఖర్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్, ప్రిన్సిపాల్లు ఏ.శ్రీనివాస్, ఎస్.మధుసూదన్, డీన్ హేమలత షిండే, ఉపాధ్యాయులు అభినందించారు.విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల సమిష్టి కృషి వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని యాజమాన్యం పేర్కొంది.

## సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు

-- హాజరైన మండల అధికారులు.



**నేరడిగొండ, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):**నేరడిగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో 'బాలల రక్షణ, సంరక్షణ మరియు సంక్షేమ వారోత్సవాల'ను పురస్కరించుకుని సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.పి.డి.ఓ శేఖర్, మండల విద్యాధికారి (ఎంఈఓ) భూమారెడ్డి, హెచ్.ఈ.ఓ పవార్ రవీందర్, డి.హెచ్.ఈ.డబ్ల్యూ ప్రతినిధి గడ్డం నిఖిలేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో చిన్నారులు, మహిళలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. స్మార్ట్ ఫోన్ల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. బాలల హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వేధింపులకు గురైతే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ సదస్సులో ఐ.సి.డి.ఎస్ సూపర్‌వైజర్ మంజుల, ఐ.కె.పి ప్రెసిడెంట్ మౌనిక ఎం.ఎల్.హెచ్.పి వైష్ణవి, మౌనిక, వాణిలతో పాటు మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైకాలజిస్టుల దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశం



**మంచిర్యాల, 29, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**తెలంగాణ సైకాలజిస్టుల రాష్ట్ర అధ్యక్షులు డా. మోత్కూరి రామచందర్ మార్గదర్శకాలు మేరకు బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రోడ్‌లో గల "ప్రకృతిమిత్ర" కార్యాలయంలో మంచిర్యాల జిల్లా సైకాలజిస్టుల ముఖ్య బాధ్యులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు రంగు వేణు కుమార్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు బి. నారాయణ రావు, ముఖ్య సలహాదారులు గుండేటి యోగేశ్వర్, కస్తూరి పద్మ చరణ్, అలాగే వివిధ బాధ్యులు పప్పుల నాగరాజు, చిందం మొగిలి పాల్గొని పలు తీర్మానాలు చేశారు. మే నెల 5 నుంచి 10 వరకు జరిగే దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో ఒక రోజు ప్రారంభ కార్యక్రమం, మరో రోజు "మానసిక ఆరోగ్యం.. జాగ్రత్తలు" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే రాష్ట్ర స్థాయిలో మే 9, 10 తేదీల్లో హైదరాబాదులో జరిగే దశాబ్ది ఉత్సవాలలో జిల్లాలోని సైకాలజిస్టులు అందరూ ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా సైకాలజిస్టులకు పిలుపునిచ్చారు.

## పత్రిక సంపాదకులు సయ్యద్ కరీంను పరామర్శించిన జాతీయ మానవ హక్కుల కమిటీ



**ఖానాపూర్ ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి )** ఉట్నూర్ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ స్థానిక ప్రభాత సమాచారం సంపాదకులు సజాద్ కరీం సతీమణి ఇటీవల మృతి చెందారు బుధవారం జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు ఎంఏ వకీల్ ఆధ్వర్యంలో మొహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్ ప్రధాన కార్యదర్శి, పిల్లి శ్రీనివాస్ కరీంను పరామర్శించి సతీమణి ఆత్మకు శాంతిని భగవంతుడు చేకూర్చాలని,ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు కార్యక్రమంలో షౌకత్ పాషా ఖానాపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అనాథ బాలుడికి క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే దంపతులచే అవిర్భవ్ గా నామకరణం

**బాలుడి పోషణకు ప్రభుత్వం తరుపున 1లక్ష 90 వేల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండలం రాంజీగోండ్ నగర్ కి చెందిన ఆత్రం గంగుబాయి బిడ్డకు జన్మనిచ్చి స్వర్గస్తులయ్యారు ఇటీవల భర్త కూడా గంగుబాయి మరణించిన నెల రోజుల క్రితం చని పోయారు ఇదివరకే రెండేళ్ల పాప కూడా ఉన్నారు, తల్లితండ్రుల ను కోల్పోయిన ఆ పసిపిల్లలు అనాదాలయ్యారు, ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మార్చి నెలలోనే వారి ఇంటికి వెళ్లి పిల్లలకు అండగా నిలుస్తానని, పసి పిల్లాడు పెద్దయ్యేవరకు పాల ,పౌష్టికాహారం ఖర్చు చూసుకుంటానని మాట ఇచ్చారు,ప్రభుత్వం తరుపున కూడా సహాయం అందించడానికి కృషి చేస్తానన్నారు . ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం తరుపున బుధవారంఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తల్లితండ్రులు లేని ఆ పిల్లలకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దంపతులు ద్రుపద బొజ్జు పటేల్లు అన్ని తామై వారి చేతుల మీదుగా ఆ బాలుడికి అవిర్భావ్ గా నామకరణం చేశారు.ప్రభుత్వం తరుపునబాలుడి పోషణకు 1లక్ష 90 వేల రూపాయల చెక్కు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పసిబిడ్డ జీవితంలో గొప్పగా ఎదగాలని ఆయన జీవితం సమాజంలో ఉన్నత స్థాయిలో ఆవిర్భవించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే దంపతులు కలిసి ఆలోచన చేసి అవిర్భవ్ అని నమరకణం చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పివిటిజి ఏపీవో ఆత్రం భాస్కర్, డి ఈ వో, బాలుడి నాన్నమ్మ గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి ) ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్ మండలం దంతన్ పల్లి కడెం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరకే కొనుగోలు చెయ్యాలి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ప్రభుత్వం రైతుల కోసం మద్దతు ధరలు తీసుకొచ్చింది ప్రతిఒక్కరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలను ఉపయోగించుకోవాలన్నారు అవగాహన లేని రైతులకు అధికారులు సూచనలు చేయాలని ప్రజా ప్రభుత్వం రైతుల పట్ల, చిత్తశుద్ధితో ఉందని రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎ ఎంసీ చైర్మన్ భూషణ్ ఆత్మ చైర్మన్ తోట సత్యం సతీష్ రెడ్డి సత్యం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని నష్టపరిచాలని చూస్తే సహించేది లేదు -- చట్టపరంగా ఎదుర్కొంటాం

నగునూరి వెంకటేశ్వర్ల గౌడ్, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు



మంచిర్యాల, 29, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):బిజెపిని నష్టపరిచాలని చూస్తే సహించేది లేదని, చట్టపరంగా ఎదుర్కొంటామని భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈరోజు ఒక వార్త దినపత్రికలో (ప్రజా జ్యోతి కాదు) "మున్సిపల్ ఎన్నికల ఫండ్ ఏమైంది?" అనే హెడ్డింగ్‌తో భారతీయ జనతా పార్టీని టార్గెట్ చేస్తూ ఒక వార్త ప్రచురించడం జరిగింది. ఆ వార్తను భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుందని,ఇట్టి వార్తల్లో ఎటువంటి వాస్తవం లేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో ఐదు స్థానాల్లో విజయం సాధించడమే కాకుండా 18 స్థానాల్లో భారతీయ జనతా పార్టీ రెండవ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ ఆదరణను చూసి ఓర్వలేక కొంత మంది అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై భారతీయ జనతా పార్టీని నష్టం పరిచే విధంగా వార్తలు ప్రచురిస్తున్నారని ఆరోపించారు.భారతీయ జనతా పార్టీకి పత్రికలలో పాత్రికేయులున్నా ఎంతో గౌరవం ఉందని, అయితే ఇలాంటి ఫేక్ వార్తలను ప్రచురించి పార్టీ ప్రతిష్టను దెబ్బతీయాలని ప్రయత్నిస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దీనికి చట్టపరంగా సైతం భారతీయ జనతా పార్టీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా, ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు విషయంలో బిజెపి ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని, పారదర్శకతతో ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతుందని జిల్లా అధ్యక్షుడు తెలిపారు.

## వారసంతకు వచ్చే ప్రజలకు కాంగ్రెస్ పార్టీచలివేంద్రం ఏర్పాటు ప్రారంభించిన ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్



ఖానాపూర్ ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి )ఖానాపూర్ పట్టణంలోని వారంకు రెండుసార్లు ప్రతి ఆదివారం బుధవారం జరిగే వార సంత అంగడి బజార్ వచ్చే చిరు వ్యాపారులు,ప్రజల కోసం త్రాగునీటి చలివేంద్రాన్ని ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ ఏర్పాటు చేశారు బుధవారం చల్లని నీటి చలివేంద్రాన్ని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రారంభించారు నిర్మల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ 11వ వార్డు కౌన్సిలర్ రాజుర సత్యం 7వ కౌన్సిలర్ నిమ్మల రమేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ నాయకులు గొర్రె గంగాధర్ జమాల్ అమానుల్లా ఖాన్ జంగిలి శంకర్ చరణ్ తదితరులు పాల్గొన్నారుమండు టెండర్లో చల్లటి నీటిని వారసంత ప్రజలు చిరు కూరగాయల వ్యాపారుల కు కల్పించడం పట్ల పట్టణవాసులు హర్షం వ్యక్తం చేశారు

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**బూరుగుడ హైవే పక్కన ఘటన.. వివరాలు తెలిపాలని పోలీసుల విజ్ఞప్తి**



ఆసిఫాబాద్, ఏప్రిల్ 29: ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ మండలం బూరుగుడ గ్రామ సమీపంలోని నేషనల్ హైవే పక్కన మంగళవారం మధ్యాహ్నం గుర్తు తెలియని పురుషుడి మృతదేహం లభ్యమైందని ఆసిఫాబాద్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి.బాలాజీ వర ప్రసాద్ తెలిపారు.మృతుడి వయసు సుమారు 55 నుంచి 60 ఏళ్ల మధ్య ఉంటుందని అంచనా. మృతుడు తెలుపు రంగు షర్టు ధరించి ఉండగా, నీలి రంగు ప్యాంటును నడుముకు ఎరుపు రంగు తాడుతో కట్టుకుని ఉన్నాడు. మృతుడికి తెల్లటి గడ్డం ఉందని పోలీసులు పేర్కొన్నారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌హెచ్‌వో తెలిపారు. ఈ మృతదేహానికి సంబంధించి ఎవరికైనా వివరాలు తెలిసినా, మృతుడిని గుర్తుపట్టినా వెంటనే ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

**సంప్రదించాల్సిన నంబర్లు:**

- పి.బాలాజీ వర ప్రసాద్, ఇన్‌స్పెక్టర్: 8712670506
- ఎం.కమలాకర్, ఎస్ఐ: 9849024139

## చిన్ననాటి స్నేహితుని ఇంట్లో ఎంపీ నగేష్ సందడి



నేరడిగొండ, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):రాజకీయాల్లో ఎంత బిజీగా ఉన్నా, బాల్య స్నేహితులు కలిస్తే ఆ మధురానుభూతే వేరని అదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ నిరూపించారు. మండలంలోని కుమారి గ్రామంలో పర్యటించిన ఆయన, అటు రాజకీయ బాధ్యతలను, ఇటు వ్యక్తిగత స్నేహ బంధాన్ని సమన్వయం చేసుకుంటూ అందరినీ ఆకట్టుకున్నారు.

**చిన్ననాటి జ్ఞాపకాల నెమరువేత:**

చాలా కాలం తర్వాత తన మిత్రుడిని కలిసిన ఎంపీ, రమణ కుటుంబ సభ్యులతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. తామిద్దరం చిన్నప్పుడు కలిసి చదువుకున్న రోజులను, ఆనాటి అల్లరిని, తీపి జ్ఞాపకాలను కుటుంబ సభ్యులకు వివరిస్తూ స్నేహితుడి ఇంట్లో తేనీటి విందు స్వీకరిస్తూ, ఒక సామాన్యుడిలా అందరితో కలిసిమెలిసి సంభాషించారు. పెద్ద పదవిలో ఉన్నా కూడా పాత స్నేహాన్ని మర్చిపోకుండా పలకరించడానికి వచ్చిన ఎంపీ తీరుపై స్థానికులు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆకుల రాజశేఖర్, గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఆర్. శ్రీనివాస్, అలాకంటి సతీష్, నేముల రాజు, మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యూహం ఫలించి పదిలో మెరిసి పదిలో రాష్ట్రంలో 3 స్థానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 29 ,( ప్రజాజ్యోతి ).




నిర్మల్ జిల్లా పదవ తరగతి 2026 పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి విజయ కేతనం ఎగరవేసింది .పక్కా ప్రణాళికతో పరీక్షలకు సంసిద్ధులవడంతో జిల్లా విద్యాశాఖ తమ శ్రమకు తగిన ఫలితాన్ని సొంతం చేసుకోంది. 98.6 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. జిల్లాలో 4779 బాలురు పరీక్షలకు హజరు కాగ 4771 మంది ఉత్తీర్ణత సాధించారు. 4964 మంది బాలికలు హజరు కాగ 4931 ఉత్తీర్ణులైనారు . మొత్తం 9743 మంది విద్యార్థులు హజరై 9642 ఉత్తీర్ణత పొందారు. 98.96 శాతంతో టాప్ 3లో నిర్మల్ నిలిచింది. 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలలో వరుసగా రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం కైవసం చేసుకుంది. 2024-25లో ఉత్తీర్ణత శాతం పడిపోయింది . తరువాత జిల్లా విద్యాశాఖ అధికారిగా దర్శనం భోజన్న బాధ్యతలు తీసుకోగానే ప్రణాళిక బద్ధమైన సంసిద్ధత పై దృష్టి సారించారు. ఎప్పటికప్పుడు పాఠశాలల ను తనిఖీ చేస్తు మార్గనిర్దేశకం చేశారు.పరీక్షల వారిగా సమీక్షలు నిర్వహించి ఫలితాలను విశ్లేషించారు. ఉపాధ్యాయులలో ఉత్సాహం నింపి విద్యార్థులను ప్రోత్సాహించారు. అధికారుల ఉపాధ్యాయుల సమన్వయం ,సమిష్టి కృషి విద్యార్థుల శ్రమ ఫలించడంతో రాష్ట్ర స్థాయిలో నిర్మల్ మొదటి స్థానంకు చేరువలో కల 3 వ స్థానంలో నిలిచి జిల్లా ప్రతిష్ట ను మరో మారు గర్వంగా నిలిచింది.

# గురుకులాల్లో గిరిజన బిడ్డల జోరు నేరడిగొండలో 100% ఫలితాలు







**నేరడిగొండ, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు) ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటింది. ఈ విద్యా సంవత్సరం ఎస్ఎస్‌సీ పరీక్షలకు హాజరైన 75 మంది విద్యార్థినులకు గాను 75 మంది ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు 100 శాతం ఫలితాలను అందించారు.

**టాప్ స్కోరర్లు వీరే:**

**పాఠశాల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినుల వివరాలు ఇలా ఉన్నాయి:**

ప్రథమ స్థానం: పవార్ శాలిని (568 మార్కులు)
ద్వితీయ స్థానం:) కొడప లోకేశ్వరి (563 మార్కులు)
తృతీయ స్థానం: చౌహాన్ సింధు (562మార్కులు)

**సమిష్టి కృషికి దక్కిన ఫలితం:**

ఈ ఘనవిజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్క మధుకర్ స్పందిస్తూ.. విద్యార్థినుల క్రమశిక్షణతో కూడిన చదువు,ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణే ఈ విజయానికి కారణమని తెలిపారు. ప్రత్యేకంగా ఉపాధ్యాయులు వీరమల్ల రాజేశ్వర్, జాదవ్ రాజు నాయక్, రూపావత్ బాబూసింగ్, హెచ్.డబ్ల్యూ.ఓ స్వప్నతో పాటు ఇతర ఉపాధ్యాయ బృందం పడిన శ్రమను ఆయన కొనియాడారు.విద్యార్థినుల తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల బోధనా పటిమ వల్లే ఆశ్రమ పాఠశాల జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిందని పాఠశాల వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. శతశాతం ఫలితాలు సాధించిన విద్యార్థినులను, ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

# అభ్యాస పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు 'షీ టీమ్స్'పై అవగాహన సదస్సు



ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమం




**మంచిర్యాల, 29 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ "ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళిక"లో భాగంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో జిల్లాలో మహిళలు, పిల్లల భద్రతపై ఆరు రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపీఎస్, డీఐజీ) ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ భాస్కర్ (ఐపీఎస్) పర్యవేక్షణలో జిల్లా షీ టీమ్స్ ఇంచార్జి ఎస్ఐ హైమ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంచిర్యాల పట్టణంలోని అభ్యాస పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు మహిళలు, పిల్లల భద్రత, లింగ సమానత్వం, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పిల్లల భద్రతకు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై వివరించారు.ఉపాధ్యాయులు విద్యార్థులతో ఎక్కువ సమయం గడుపుతారు కాబట్టి, విద్యార్థినుల్లో సమస్యలను గుర్తించడం, వారికి ధైర్యం చెప్పడం ముఖ్యమని తెలిపారు. "గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్"పై చిన్నారులకు అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయు ల పాత్ర కీలకమన్నారు.పని ప్రదేశాల్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో వేధింపులు ఎదురైనప్పుడు వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 6303923700కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. అలాగే సోషల్ మీడియా ద్వారా జరుగు తున్న మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.లింగ సమానత్వం సమాజ అభివృద్ధికి కీలకమని,మహిళలు--పురుషులు సమాన హక్కులు పొందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, ఇవి పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. 18 సంవత్స రాల లోపు బాలికల వివాహాలు జరగకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని, సమాచారం తెలిసిన వెంటనే 1098 హెల్ప్‌లైన్‌కు తెలియ జేయాలని పిలుపునిచ్చారు. వేధింపులకు పాల్పడే వారిపై భారతీయ న్యాయ సంహిత ( బి ఎన్ ఎస్ ) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ హైమ, అభ్యాస పాఠశాల ప్రిన్సిపాల్ సుధతి, ఉపాధ్యాయ బృందం, షీ టీమ్స్ సిబ్బంది కానిస్టేబుళ్లు సతీష్, జ్యోతి పాల్గొన్నారు.

## డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ డీసీసీ మంచిర్యాల జిల్లా కమిటీ కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేత




**మంచిర్యాల, 29, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** డీసీసీ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, జిల్లా చైర్మన్ డాక్టర్ చందన సుధాకర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డాక్టర్ చందన సుధాకర్ మాట్లాడుతూ, ఈ నియామకాల ద్వారా పార్టీ ఆరోగ్య విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అలాగే, ఆరోగ్య రంగంలో పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

**సంత్ కబీర్ గ్రంథాలయాల జాతీయ అధ్యక్షుడు పి.ఎస్.పుల్హాలే పిలుపు**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 29: ప్రజా జ్యోతి** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం నేటి యువతరం కృషి చేయాలని సంత్ కబీర్ గ్రంథాలయాల జాతీయ అధ్యక్షుడు పి.ఎస్.పుల్హాలే (నాగపూర్) పిలుపునిచ్చారు. బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఉన్నత విద్యపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.అంబేద్కర్ చెప్పినట్లు నిరుపేద వర్గాలకు చెందిన యువకులు ఉన్నత చదువులు చదివి స్థిరపడితేనే సమాజం ఉన్నత దిశకు చేరుకుంటుందన్నారు. ఉన్నత చదువుల కోసం ఎంత కష్టాన్నైనా భరించిన వారే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకుంటారని తెలిపారు. అనంతరం సంత్ కబీర్ గ్రంథాలయం పుస్తకాలను సమతా సైనిక దళ్ యువకులకు అందజేశారు. వాంకిడి బౌద్ధ విహార్ సందర్శించిన నాగపూర్ బృందం మహారాష్ట్ర నుంచి వచ్చిన బుద్ధ విహార్ నిర్మాణ కమిటీ బృందం బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌ను సందర్శించింది. ఈ సందర్భంగా విహార్ నిర్మాణానికి అయిన ఖర్చును అడిగి తెలుసుకున్నారు. మిగిలిన నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ బృందంలో సంత్ కబీర్ గ్రంథాలయాల జాతీయ అధ్యక్షుడు పి.ఎస్.పుల్హాలే (నాగపూర్), కమిటీ సభ్యులు ప్రదీప్ బి.కద్వే (కాంటి నాగపూర్), సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర మాస్టర్ గోవర్ధన్, నీల్ కమల్ గొండాడే (భండార), అల్క లాడే (నాగపూర్) ఉన్నారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్, సమతా సైనిక దళ్ జిల్లా అధ్యక్షుడు దుర్గం సందీప్, అంబేద్కర్ సంఘం కార్యదర్శి రాంటెకె ప్రతాప్, సమాజ అధ్యక్షుడు శ్యామ్‌రావు లాహాకి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, నాయకులు శ్యామ్‌రావు, మనోజ్, అరుణ్, కిరణ్, జైపాల్, స్వాగత్, ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో మెరిసిన స్లేట్ విద్యార్థులు







**జన్నారం,ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి)** 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి ఫలితాల్లో స్లేట్ పాఠశాల విద్యార్థులు ఘన విజయం సాధించారు. 100 శాతం ఉత్తీర్ణతతో పాటు మండల టాపర్‌ను సాధించి పాఠశాల కీర్తిని చాటారని స్లేట్ పాఠశాలల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పాఠశాలకు చెందిన అల్వియా శిఫాలి 600 మార్కులకు గాను 583 మార్కులు సాధించి జన్నారం మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా వెంబడి శ్రీజ 576, ఆదిముల కీర్తన 570, సూరం లావణ్య 570, ఉప్పల అమూల్య 564, షేక్ అయేషా నాజ్ 561 మార్కులు సాధించి పాఠశాలలో టాపర్లుగా నిలిచారని అన్నారు. ఈ విజయానికి ప్రధాన కారణం 'మిషన్ సమగ్ర వికాస్'లో భాగంగా విద్యార్థులు ప్రతిరోజూ ప్రతి సబ్జెక్టుకు ఇంటి వద్ద కనీసం 30 నిమిషాల సమయం కేటాయించడం, ఉపాధ్యాయుల సూచనలు పాటించడం, పాఠశాల యాజమాన్యం సూచించిన విద్యా నియమాలను క్రమశిక్షణతో అమలు చేయడమేనని పాఠశాల చైర్మన్ డాక్టర్ ఏ. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. పాఠశాలలో పరీక్ష రాసిన 93 మంది విద్యార్థులకు గాను 93 మంది 100% ఉత్తీర్ణత సాధించారు. అందులో 90% మంది విద్యార్థులు 80% పైగా మార్కులు సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనమని యాజమాన్యం పేర్కొంది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, సహకరించిన తల్లిదండ్రులకు యాజమాన్యంకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఉన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి



స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, పరిశీలకులు ఆర్.దశరథ్



**మంచిర్యాల, 29, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, మంచిర్యాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పరిశీలకులు ఆర్. దశరథ్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉప పాలనాధికారి చంద్రకళలతో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ శాతాన్ని పెంపొందించడం అత్యవసర మని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 2002 ఓటర్ల జాబితాలు అధికారిక వెబ్‌సైట్లు మరియు ఓటర్ సర్వీస్ పోర్టల్ లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు (రెగ్యులర్, ఒప్పంద, ఔట్‌సోర్సింగ్, దినసరి తదితరులు) మరియు వారి కుటుంబ సభ్యులు తాము నమోదు చేయబడిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారులను సంప్రదించి 2002 ఓటర్ల జాబితాలో మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఫారం-6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించా లని, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను గుర్తించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ధ్రువీకరించి తొలగింపు/సవరణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఒకే నియోజకవర్గంలో చిరునామా మార్చుకున్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి సరైన చిరునామాలో నమోదు చేయాలని, ఇతర నియోజకవర్గాలకు మారిన వారి పేర్లను ప్రస్తుత జాబితా నుండి తొలగించాలని సూచించారు. అలాగే జిల్లాలో డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని ఆదేశించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దినపత్రికలు, స్థానిక ఛానళ్లలో స్క్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో కృషి చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం అత్యుత్తమ మార్కులతో పాఠశాలకు మంచి పేరు




**మందమర్రి టౌన్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. విద్యార్థులు టి హర్షిత్ 588, సాద్విన్ 579, ఇతి శ్రీ 577, సత్య సాత్విక 572, సహస్ర 571 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారని పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల్లో మంచి అలవాట్లు, క్రమశిక్షణ, భవిష్యత్తుపై స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకమని అన్నారు. పాఠశాల విద్యార్థులు సాధించిన ఫలితాలపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతామని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

## వాంకిడి విద్యార్థిని శ్రావణి అద్భుతం 540 మార్కులతో టాపర్

ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ చాటిన శ్రావణి
వాంకిడి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చిన విద్యార్థిని
ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం శ్రావణి



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో ఉన్న పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరోసారి ప్రతిభను చాటుకుంది. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ఎ. శ్రావణి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 540 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచింది. సాధారణ కుటుంబానికి చెందిన శ్రావణి, ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుంటూ ఈ స్థాయి విజయాన్ని అందుకోవడం విశేషం. పరిమిత వనరుల మధ్య కూడా పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవచ్చని ఆమె తన ఫలితంతో నిరూపించింది. ప్రతిరోజూ క్రమశిక్షణతో చదువుకోవడం, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలను పాటించడం తన విజయానికి ప్రధాన కారణాలని శ్రావణి తెలిపింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం లేకపోతే ఈ స్థాయి విజయాన్ని సాధించడం సాధ్యం కాదని ఆమె భావోద్వేగంగా చెప్పింది. భవిష్యత్తులో వైద్యురాలిగా మారి సమాజానికి సేవ చేయాలనేది తన కలగా వెల్లడించింది. శ్రావణి సాధించిన విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఆనందం వ్యక్తం చేశారు. ఆమె కృషి ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. పాఠశాలలో ఆమెను సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామస్థులు, తోటి విద్యార్థులు కూడా శ్రావణిపై ప్రశంసల వర్షం కురిపించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని శ్రావణి మరోసారి రుజువు చేసిందని కొనియాడారు. ఈ విజయంతో వాంకిడి మండలం గర్వపడుతోంది. శ్రావణి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తన లక్ష్యాన్ని చేరుకోవాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# సైబర్ క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్






**మంచిర్యాల, 29, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**సైబర్ మోసాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అ న్నారు. బుధవారం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అవగాహన సమావేశంను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎస్.ఐ. మధుసూదన్, కళాశాల ప్రిన్సిపల్ కె. సుజాత, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రౌఫ్ ఖాన్ మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాల రకాలు, వాటి నుంచి రక్షణ పొందే మార్గాలు, ఆన్లైన్‌లో సురక్షితంగా ఉండే విధానా లపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930ను, పిల్లల సమస్యల కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098ను సంప్రదించాలని తెలిపారు. అనుమానాస్పద కాల్స్, సందేశాలు, లింక్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులు








**తాండూర్ ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి**వెలువడిన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తాండూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాండూరూ కు చెందిన తేజస్వి 560 మార్కులతో మండల టాపర్గా నిలిచింది. రెండవ స్థానంలో అచలాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన చీర్ల హరి చరణ్ 559 మార్కులతో రెండవ స్థానంలో నిలిచాడు పెట్టం. అదేవిధంగా ఖ+దీఎ పాఠశాల కు చెందిన పెట్టం స్నేహిత 559. సాధించింది.ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి విద్యా భారతి ఉన్నత పాఠశాల కు చెందిన ఉమ్మెసబియ 583 మార్కుల సాధించి మండల్ టాపర్గా నిలిచింది. రెండవ స్థానంలో సెంటు తెరిసా కి చెందిన వీణ. వసీం జాఫర్ కి 575 మార్కులతో రెండవ స్థానంలో నిలవడం జరిగింది. అదేవిధంగా మండలంలో ఉన్న వీఞ్ఞ(ది) పాఠశాలకు చెందిన పనస అక్షిత వర్మ 575 మార్కులు .సాధించడం జరిగింది. అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థినులను మండల విద్యాధికారి ఐ.శ్రీనివాస్ అభినందించడం జరిగింది.

## ఎన్ఆర్ఈజీఎస్ నిధులు దుర్వినియోగం అయ్యాయని కలెక్టర్,డిపీవో కు ఫిర్యాదు.

బ్యాంకు స్టేట్మెంట్ ద్వారా బయటపడ్డ నిజాలు.

**జన్నారం, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని కలమడుగు గ్రామపంచాయతీకి చెందిన ఎన్ఆర్ఈజీఎస్ నిధులు దుర్వినియోగం చేశారంటూ బుధవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు, జిల్లా పంచాయతీ అధికారి కి కాంట్రాక్టర్ సాగర్ గౌడ్ ఫిర్యాదు చేశారు. 2024-2025 సంవత్సరంలో చీ=జు+బా కింద చేపట్టిన సీసీ రోడ్ పనులకు సంబంధించి తనకు రావలసిన డబ్బులు సర్పంచ్ భర్త బొంతల మల్లేష్ తీసుకున్నారని సాగర్ గౌడ్ ఆరోపించారు.ఎఫ్.టీ.ఓ ( ఫండ్ ట్రాన్స్ఫర్ ఆర్డర్ ) రాకముందే నిధులు డ్రా చేశారని,ఈ విషయమై సెక్రటరీ జి. వినోద్‌ను ప్రశ్నించగా డబ్బులు పడలేదని చెప్పారని ఫిర్యాదులో తెలిపారు. పంచాయతీరాజ్ కు వచ్చి విచారణ జరుపగా బొంతల మల్లేష్ డబ్బులు తీసుకున్నట్లు తేలిందని కానీ ఇప్పటివరకు తనకు న్యాయం జరగలేదని సాగర్ గౌడ్ పేర్కొన్నారు.నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని కలెక్టర్ ను, డీపీఓ ను కోరారు. లిబ్యాంక్ స్టేట్మెంట్ లో కీలక ఆధారాలు-జన్నారం మండలంలోని యూనియన్ బ్యాంకు లో కలమడుగు గ్రామపంచాయతీ చెందిన ఖాతా ఉందని ఖాతా స్టేట్మెంటు వివరణ చూడగా ఖాతా నుండి 3,08,570 రూపాయలు సర్పంచ్ నాగమణి భర్త మల్లేష్ అకౌంట్లోకి ట్రాన్స్ఫర్ అయినట్లు గుర్తించామని తెలిపారు.దీనిపై స్థానిక ఎంపీడీవో ఉమర్ షరీఫ్ ను వివరణ కోరగా ఇట్టి విషయంపై సమగ్ర విచారణ జరిపి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## అధిక పంట దిగుబడికి రైతులు మెలకువలు పాటించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 29, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**జిల్లాలో వ్యవసాయ సాగులో అధిక పంట దిగుబడి సాధించేందుకు రైతులు తప్పనిసరిగా మెలకువలు పాటించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సన్నరకం వడ్ల సాగుపై రైతులు మరింత దృష్టి సారించేలా అధికారులు ప్రోత్సహించాలని ఆదేశించారు.రైతులకు పంట సాగులో అవసరమైన మెలకువలు, సాంకేతిక సూచనలు సమయాను కూలంగా అందించాలని, నాణ్యమైన దిగుబడులు సాధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి బోనస్ అందిస్తున్న నేపథ్యంలో రైతులకు అధిక ఆర్థిక లాభం చేకూరేలా వచ్చే వానాకాలం సీజన్‌లో సన్న రకం వడ్ల సాగును ప్రోత్సహించాలని సూచించా రు.జిల్లాలో దాదాపు 1 లక్ష 57 వేల ఎకరాల్లో పంట సాగు విస్తీర్ణం అంచనా వేయబడినట్లు కలెక్టర్ తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలకు రైతులు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకువస్తే ఎలాంటి కోతలు లేకుండా మద్దతు ధరకు కొనుగోలు చేయబడు తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు, త్రాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు పూర్తి లాభం చేకూరేలా అధికారులు సమన్వయంతో పని చేయాల ని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంట్లో గృహ ప్రవేశం

మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, గ్రంథాలయ చైర్మన్ అనిల్ హాజరు

పేదలకు ఇళ్లు కట్టించడమే లక్ష్యం: నేతలు



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలం బూరుగూడ గ్రామంలో ఒగిలనాథం నరేష్ దంపతుల ఇందిరమ్మ ఇంటి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కాంత్రావ్ అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.నేతలు తీర్థప్రసాదాలు స్వీకరించి, నరేష్ దంపతులను శాలువాలతో సన్మానించారు. అనంతరం దంపతులకు శుభా కాంక్షలు తెలిపారు.అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ, ఇళ్లు లేని నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు శివరామ్, మైనారిటీ జిల్లా నాయకుడు అసాద్, బూరుగూడ మాజీ ఎంపీటీసీ మేకర్తి శ్రీనివాస్, నాయకులు గాజుల లింగమూర్తి, మేకర్తి అరుణ్, దాడి సంజీవ్, దాడి శేఖర్, ఎరువోతు సాయి తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడి కలాన్ జెడ్పీహెచ్ఎస్ అదుర్స్







**92 శాతం ఉత్తీర్ణత -- శ్రావణి టాపర్‌గా రికార్డు**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (వాంకిడి కలాన్) పదో తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచింది. ఈ ఏడాది 92 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక స్థానం సంపాదించింది. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎ. శ్రావణి 540 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. జె. వంశీ 534 మార్కులతో రెండో స్థానం, కె. అంజి 527 మార్కులతో మూడో స్థానం పొందారు. అలాగే ఎం. సాయికుమార్ 518, ఎం. అక్షర 516 మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచారు. ఉపాధ్యాయుల కృషికి ఫలితం విద్యార్థులపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బోధించడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పాఠశాల వర్గాలు తెలిపాయి. పీఎం శ్రీ పథకం కింద పాఠశాల అభివృద్ధి చెందడంతో పాటు నాణ్యమైన విద్య అందుతోందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ప్రభుత్వ పాఠశాలలో చదివినా ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చని ఈ విద్యార్థులు నిరూపించారని స్థానికులు ప్రశంసించారు

# కొత్తదుబ్బగూడలో వైద్య శిబిరం

## 42 మందికి పరీక్షలు.. 32 మందికి ఉచిత మందులు

## హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై ప్రత్యేక అవగాహన

**ఆసిఫాబాద్ ఏప్రిల్ 29: ప్రజా జ్యోతి** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కోమటిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తదుబ్బగూడ గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. సర్పంచ్ కోవా మోతిరాం ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, 32 మందికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.



**బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరి**

ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ మాట్లాడుతూ, ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే సమయంలో 14 నుంచి 15 ఏళ్ల వయసున్న ప్రతి బాలిక హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం ఎంతో ముఖ్యమని నొక్కి చెప్పారు. ఈ వ్యాక్సిన్ మహమ్మారి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షణ కల్పిస్తుందని వివరించారు. ఈ వ్యాక్సిన్ 2006 నుంచే అందుబాటులో ఉందని, ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఖర్చవుతుందని తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో దీన్ని పూర్తిగా ఉచితంగా అందిస్తోందని, ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోవా మోతిరాంతో పాటు ఎంఎల్‌హెచ్‌పీ రత్నమాల, ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్త యమున తదితరులు పాల్గొని సేవలందించారు.

## గంగపుత్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక.



జన్నారం మండల రాంపూర్ గ్రామ గంగపుత్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రెండవ సారి కూడ అధ్యక్షుడు గా కల్లెడ నర్సయ్య, ఉపాధ్యక్షుడు గా గుమ్ముల లింగయ్య,కార్యదర్శి గా నాగుల మల్లయ్య డైరెక్టర్లు గా కల్లెడ భూమయ్య, పల్లికొండ నరసయ్య,కల్లెడ వెంకటేష్,నాగుల రాజేష్, కల్లెడ పెద్ద భూమన్న,గుమ్ముల లచ్చన్న లు ఏకగ్రీ వంగా ఎన్నికైనట్లు జిల్లా సహకార శాఖ జూనియర్ ఇన్స్పెక్టర్, ఎన్నికల అధికారి సిహెచ్ చంద్రకళ తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కల్లెడ నర్సయ్య మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, గోదావరి నదిలో చేపల వేటలో ఉపాధి పొందేందుకు తమ సహకారం సభ్యులందరికీ ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో కుల పెద్దలు,గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు

## గంజాయిపై ఉక్కుపాదం మోపాలి కలెక్టర్ హరిత ఆదేశం

**నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో సమావేశంలో స్పష్టం**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 29: ప్రజా జ్యోతి** జిల్లాలో గంజాయి సాగు, వినియోగం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆసిఫాబాద్ కలెక్టరేట్‌లో జరిగిన నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో సమావేశంలో ఆమె మాట్లాడారు.గంజాయి వల్ల యువత ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు నేరాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి సాగుదారులను గుర్తించి సంక్షేమ పథకాలు రద్దు చేయాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు నిర్దేశించారు.జిల్లా సరిహద్దుల్లో వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని, అనుమానిత దుకాణాలపై నిఘా పెంచాలని పోలీసు శాఖకు సూచించారు. గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆధార్ తప్పనిసరి కలెక్టర్ హరిత వెల్లడి

**జిల్లాలో 18,911 మంది అప్‌డేట్ చేసుకోవాలి**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 29: ప్రజా జ్యోతి** ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు ఆధార్ కార్డు తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ హరిత స్పష్టం చేశారు. బుధవారం ఆసిఫాబాద్ కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు.జిల్లాలో ప్రతి ఒక్కరూ ఆధార్ నమోదు, అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 5 నుంచి 15 ఏళ్ల వయసున్న 13,781 మంది, 15 ఏళ్లు పైబడిన 5,130 మంది ఇంకా ఆధార్ అప్‌డేట్ చేసుకోలేదని తెలిపారు. మొత్తం 18,911 మంది పెండింగ్‌లో ఉన్నారని పేర్కొన్నారు.పరీక్షలకు ఆధార్ అవసరం నీట్, ఈఏపీసెట్ వంటి పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరు నమోదుకు ఆధార్ తప్పనిసరి అని కలెక్టర్ తెలిపారు. ఆధార్ లేకపోతే విద్యార్థులు ఇబ్బందులు పడతారని, తల్లిదండ్రులు వెంటనే అప్‌డేట్ చేయించాలని కోరారు.అన్ని శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని పెండింగ్ ఆధార్ అప్‌డేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆధార్ అప్‌డేట్ లేకపోతే సంక్షేమ పథకాల లబ్ధి నిలిచిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆధార్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వర్షాకాలానికి ముందే శుభ్రతపై దృష్టి

**మేయర్ స్పెషల్ డ్రైవ్**




**మంచిర్యాల, 29, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలో ఎక్కడా చెత్త నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మధుకర్ అధికారులకు సూచించారు. బుధవారం 23వ డివిజన్‌లో నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం 56, 39వ డివిజన్లలో పర్యటిస్తూ పారిశుద్ధ్య పనులను సమీక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కర్రు శంకర్, నల్ల శంకర్, పూదరి సునీత ప్రభాకర్ పాల్గొన్నారు.

## 10 వ ఫలితాలలో ప్రభంజనం సృష్టించి 573 మార్కులతో టాపర్ గా నిలిచిన

**సిర్పూర్ (టి) సాంఘిక సంక్షేమ బాలికల గురు కుల పాఠశాల విద్యార్థి ని,శృతిలయ**

**సిర్పూర్(టి)లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల కాగజ్నగర్ పాఠశాలలో:**

**దాగం సంజనకు 567 మార్కులు,నూరు శాతం ఉత్తీర్ణతతో మెరిసిన సిర్పూర్(టి) పాఠశాలలు:**



**ఏప్రిల్ 29,సిర్పూర్ (టి) నియో జకవర్గ ప్రతినిధి (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో పదో తరగతి ఫలితాలో100/ ఉత్తీర్ణతతో బంజనం సృష్టించి మెరిసిన సిర్పూర్(టి)లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, అదే విధంగా కాగజ్నగర్ రెసిడెన్షి యల్ బాలికల పాఠశాల విద్యార్థినులు తాజాగా విడుదలైన పదో తరగతి ఫలితాల్లో సిర్పూర్(టి), కాగజ్‌నగర్ మండలాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. సిర్పూర్(టి) సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థిని కె. శ్రుతిలయ ఏకంగా 573 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభతో టాపర్‌గా నిలిచింది. అలాగే కాగజ్‌నగర్ పాఠశాలకు చెందిన విద్యార్థిని దాగం సంజన 567 మార్కులు సాధించి సత్తా చాటింది. సిర్పూర్(టి) గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థిని గుర్నూలే సువర్ణ 537 మార్కులతో మెరిసింది.మండల కేంద్రంలోని సిర్పూర్(టి) బాలికల ఉన్నత పాఠశాల (74 మందికి 74 మంది), టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలుర గురుకులం (70 మందికి 70 మంది) నూరు శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించాయి. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం 97.4 శాతం ఫలితాలు సాధించగా, అందులో కే. నాగేశ్వరి 534 మార్కులు సాధించింది. కాగజ్‌నగర్ మండలం వేంపల్లి జడ్పీహెచ్ఎస్ 92.3 శాతం ఉత్తీర్ణత నమోదు చేయగా, ఓ. దీవెన 503 మార్కులతో పాఠశాల స్థాయిలో అగ్రస్థానంలో నిలిచింది. అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలలకు, మండలానికి మంచి పేరు తెచ్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు, అధికారులు అదేవిధంగా తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## కౌటాల మండలం శిరీష గ్రామానికి చెందిన అనాధ కవల పిల్లలు

**10వ తరగతి రిజల్ట్ లో 542/525 మార్కులతో ప్రతిభ కనబరిచి టాప ర్గా నిలిచిన కందూరి గౌరు,గంగా**




**ఏప్రిల్ 29, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని కౌటాల మండలం శీర్ష గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు కందురి పోశమల్లు మల్లు బాయి దంపతులకు చెందిన తల్లిదండ్రులు లేని అనాధ బిడ్డలు కందూరి గౌరు,గంగ కౌటాల మండలం కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కష్టపడి చదివి పదో తరగతి ఫలితాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టాపర్గా నిలిచారు. 542/525 మార్కులు సాధించి అద్భుతం సృష్టించి స్కూల్ ఫస్ట్ గా నిలిచారు. ఈ సందర్భంగా వారికి గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. తనంలో తల్లిదండ్రులను కోల్పోయిన ఈ అనాధ కవల బిడ్డలునానమ్మ వద్ద ఒకరు, అమ్మమ్మ వద్ద ఒకరు ఉన్నారని అనాధ గా ఉన్న పట్టుదలతో చదివి అధిక మార్కులతో విజయం సాధించారని గ్రామస్తులు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 29 ,( ప్రజాజ్యోతి ).** ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణా సహా పలు రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణాను అరికట్టాలన్నారు. అధికారులు ఇసుక అక్రమ రవాణాపై నియంత్రణ ఉంచాలని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం మాత్రమే ఇసుక అమ్మకాలు జరగాలని అన్నారు. ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణా నియంత్రణపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కు సంబంధించి ఓటర్ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ నాయక్వాడి జల కుమారి, సిపిఓ జీవరత్నం, ఏడి మైన్స్ హరి ప్రసాద్, ఏడి ల్యాండ్ సర్వేయర్ నరసింహ మూర్తి, తహసిల్దార్ లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.సి. ఫలితాలలో 98 శాతం ఉత్తీర్ణత

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఏప్రిల్ 29, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్.ఎస్.సి. ఫలితాలలో 98 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖలో గల 37 ఆశ్రమ పాఠశాలలలో 10వ తరగతి పరీక్షలలో 13 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయని, 1 వేయి 302 మంది విద్యార్థులకు గాను 98 శాతం ఉత్తీర్ణతతో 1 వేయి 276 విద్యార్థులు అత్యంత సాధించారని, ఇందులో 531 మంది బాలురు, 745 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. జిల్లాలోని జైనూర్, కోహినూర్, మహాగావ్, రోంపల్లి, పంగిడిమాదర, సలుగుపల్లి, కమర్ గావ్, కేతిని, కంచనపల్లి, అనార్ పల్లి, రాంజీగూడ, సోమిని, పోచంలోద్ది పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించాయని తెలిపారు. జైనూర్ బతుకమ్మ పాఠశాలకు చెందిన పి.లోకేశ్వరి 542 మార్కులు, సిర్పూర్ - టి ఆశ్రమ పాఠశాలకు చెందిన ఎం.అర్థిక, జి.సువర్ణ 537 మార్కులు, జైనూర్ పాఠశాలకు చెందిన ఎ. సంధ్యారాణి 535 మార్కులు సాధించాలని తెలిపారు. ఉత్తమ ఫలితాల సాధనలో గిరిజన సంక్షేమ శాఖ, అధికారుల కృషి అభినందనీయమని తెలిపారు.

## వైభవంగా జగదాంబ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన

**-పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్**





**నేరడిగొండ, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** మండలంలోని సేవాదాస్ నగర్ గ్రామంలో జగదాంబ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిభావంతో కలిసిమెలిసి ఉండాలి:ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలందరూ కులమతాలకు అతీతంగా, సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో శాంతిని, ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. “మంచి మనసు ఉన్న వారికి మాత్రమే అన్నదానం చేసే గొప్ప అవకాశం లభిస్తుంది” అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచ్ విరేశ్, మాజీ సర్పంచ్ పవన్, నేరడిగొండ సర్పంచ్ రవీందర్ రెడ్డితో పాటు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్ ల సంఘం బెజ్జూర్ మండల అధ్యక్షులుగా తొర్రెమ్ బానయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొన్న మండలంలోని 22 గ్రామపంచాయతీల సర్పంచులు



**ఏప్రిల్ 29 సిర్పూర్ (టి) నియోజకవర్గం ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గం లోని బెజ్జూర్ మండల కేంద్రంలో 22 గ్రామ పంచాయతీల సర్పంచులు మండల కేంద్రంలోని అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని సర్పంచుల కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో కోరం సభ్యులు అందరూ కలిసి బెజ్జూర్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షునిగా తొర్రెం బానయ్య ఏక. గ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా దుర్గం సరోజ-తిరుపతి,ఉపాధ్యక్షులుగా కుమ్మరి రామ కృష్ణ,వడ్డపెల్లి లావణ్య, కార్యదర్శులుగా తాలండి నగేష్, నందిపేట రాజయ్య సహాయ కార్యదర్శులుగా బండి సోనీ, కోశాధికారిగా కుంరం లక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా తొర్రెం చంద్ర కళ, ఏనుక శ్రీహరి,నైతం స్నేహ,తేలి సుశీల లను మండల కార్యవర్గా కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.

## ఉద్యోగ మేళాకు సంబంధించి గోడ ప్రతులను ఆవిష్కరించిన కలెక్టర్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 29 ,( ప్రజాజ్యోతి ).** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, యువతకు ఉద్యోగ కల్పన కొరకు ఏర్పాటు చేసిన జాబ్ మేళా గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో, బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 6వ తేదీన ఆదిలాబాద్ లో ఏర్పాటు చేయనున్న జాబ్ మేళాలో అర్హులైన నిరుద్యోగ యువత పాల్గొనవచ్చునని అన్నారు. పోస్టర్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా లేదా, వెబ్ సైట్ ద్వారా తమ పేరును నమోదు చేసుకోవచ్చునని అన్నారు. నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# ఖానాపూర్ మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకం పునరుద్ధరించాలంటూ తీర్మానం

### డబుల్ బెడ్ రూమ్ కాలనీ చోట అర్బన్ ఆస్పత్రి
### బోడ్డని కుంటను మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దాం
### మూడు కోట్ల 20 లక్షల చే త్వరలో ఇన్చార్జి మంత్రిచే శంకుస్థాపన

**ఖానాపూర్ ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మున్సిపాలిటీలో మాసపు సాధారణ సమావేశంలో గత ఎన్నికల్లో వాగ్దానం చేసిన బిజెపి పార్టీ ఈ మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధంప చేయాలని కాంగ్రెస్ కౌన్సిలర్లతోపాటు పాలకవర్గ సభ్యులంతా తీర్మానం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనికతో పాటు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ కౌన్సిలర్లు రాజురా సత్యం నిమ్మ ల రమేష్ గొర్రె తిరుమల గంగాధర్ సాజిదా బేగం జమాల్ కురిసి లు విలేకరులతో మాట్లాడుతూ ఖానాపూర్ మున్సిపాలిటీ పీఠంపై బిజెపి మున్సిపల్ చైర్మన్ దక్కించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అదే విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఖానాపూర్ పట్టణ ప్రజల నిరుపేదలకు ఉపాధి హామీ పథకం కల్పించ ల్సిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు సుమారు 4500 మంది ఉపాధి కూలీలున్న ఈ పట్టణంలో చిరు మున్సిపాలిటీ క్రింద కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఉపాధి పథకం తీసుకొస్తామని ఎంపీ నగేష్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసినట్లు కాకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఖానాపూర్



మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకం పునరుద్ధంప చేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని బిజెపి పార్టీ నిలుపుకోవాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు అన్నారు త్వరలో డబుల్ బెడ్ రూమ్ కాలనీ కొమరం భీం చౌరస్తాలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను 1కోటి20లక్షల రూపాయలతో బుడ్డోని కుంట ను పునరుద్ధరింపజేసి మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి 2 రెండు కోట్ల తో అభివృద్ధి చేస్తామని త్వరలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో శంకుస్థాపన చేయనున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాజురా సత్యం అన్నారు

# అనాధ శిశువుకు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ దంపతుల నామకరణం

### ఆ శిశు బాలునికి అవిర్భవ్ గా నామకరణం చేసిన ఎమ్మెల్యే దంపతులు

**ఉట్నూర్ ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి )** అదిలాబాద్ జిల్లా ఉట్నూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దంపతులు అన్ని తామై ముందుకు వచ్చి వారి ఆధ్వర్యంలో సాంప్రదాయ రీతిలో అనాధ శిశువు నామకరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు అనాధ శిశువుకు ఆవిర్భావ్ పేరును నామకరణం చేశారు. ఎమ్మెల్యే ప్రభుత్వపరంగా మంజూరు చేయించిన ఒక లక్ష 90,000 వేల ఎమ్మెల్యే బొజ్జు పటేల్ దంపతులు అందించారు. ఉట్నూర్ మండలం రాంజీగోండ్ నగర్ కి చెందిన ఆత్రం గంగుబాయి మగ బిడ్డకు జన్మనిచ్చి స్వర్గస్తులయ్యారు. వారి భర్త కూడ గంగుబాయి మరణించిన నెల రోజుల క్రితం చనిపోయారు. వారికి రెండేళ్ల పాప కూడా ఉన్నారు, తల్లితండ్రులను కోల్పోయిన ఆ పసిపిల్లలు అనాదాలయ్యారు, ఇటీవల విషయం తెలుసుకున్న నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మార్చి నెలలోనే వారి ఇంటికి వెళ్లి పిల్లలకు అండగా నిలుస్తానని, పసి పిల్లాడు పెద్దయ్యేవరకు పాల ,పౌష్టికాహారం ఖర్చు ఎమ్మెల్యే చూసుకుంటానని మాట ఇచ్చారు,ప్రభుత్వం తరుపున కూడా సహాయం అందించడానికి కృషి చేస్తానన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం తరుపున ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తల్లితండ్రులు లేని ఆ పిల్లలకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దంపతులు అన్ని తామై వారి చేతుల మీదుగా ఆ బాలుడికి అవిర్భావ్ గా నామకరణంచేశారు.ప్రభుత్వం తరుపున ఆవిర్భవ్ పోషణకు 1లక్ష 90 వేల రూపాయల చెక్కు అందజేశారు. ఈ



సందర్భంగాఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఈ పసిబిడ్డ జీవితంలో గొప్పగా ఎదగాలని ఆయన జీవితం సమాజంలో ఉన్నత స్థాయిలో ఆవిర్భవించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే దంపతులు కలిసి ఆలోచన చేసి అవిర్భవ్ అని నమరకణం చేశామన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఐటిడిఏ పివిటిజి ఏపీవో ఆత్రం భాస్కర్, ఏజెన్సీ డి ఈ వో గోడం చందన్, ఆదిలాబాద్ డిసిసి కార్యదర్శి మెస్రం భాగ్యలక్ష్మి,లక్కారం మాజీ సర్పంచ్ మరసుకోల తిరుపతి సరస్వతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాస0ఢ్ల ప్రభాకర్, కొత్తపెల్లి మహేందర్, రాజేష్ జాదవ్,బాలుడి నాన్నమ్మ గ్రామస్తులు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతా

**నూతన ఐటీడీఏ పీవో మంద మకరంద**



**ఉట్నూర్, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** గిరిజనుల సమస్యల పరిష్కారం, గిరిజన అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని ఉట్నూర్ ఐటీడీఏ నూతన ప్రాజెక్టు అధికారి మంద మకరంద అన్నారు. ఆయన ఐటీడీఏ లో ని తన ఛాంబర్ లో బుధవారం డి పి ఆర్ ఓ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాల్వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఐటీడీఏ నూతన పిఓ మంద మకరంద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను తెలంగాణ రాష్ట్రానికి చెందిన వాడని తన సొంత గ్రామం జగిత్యాల జిల్లా గంభీరావుపేట గ్రామము అని అన్నారు తాను స్థానికంగా అందుబాటులో ఉంటూ ఐటీడీఏ ద్వారా గిరిజనులకు మేలు జరిగేలా తగు ప్రణాళికలు సిద్ధం చేస్తామని అధికారుల అందరి సహకారంతో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తామని అన్నారు. ఐటీడీఏ ద్వారా గిరిజన అభివృద్ధి కోసం పలు విషయాలు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి తో పాటు స్పెషల్ గిరి జన సంక్షేమ శాఖ కమిషనర్ తో కలిసి మాట్లాడడం జరిగిందని అన్నారు. ఐటీడీఏ లోని ప్రధాన శాఖల ద్వారా జరిగే కార్యక్రమాలు యధావిధిగా అమలు చేస్తామని ఒక సిస్టంతో పని చేస్తానని పిఓ అన్నారు. గిరిజనులకు ఏ సమస్యలున్న తన దృష్టికి తేవాలని ఆదివాసి సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ఆదివాసీల స్థితి గతులు గ్రామాల్లో పరిస్థితులు మౌలిక వసతులు లాంటి సౌకర్యాలపై చర్చిస్తానని అన్నారు. అధికారులు ఉద్యోగులు సమయ వేల పాటించేలా విధులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని పిఓ పేర్కొన్నారు. విలేకరుల సమావేశం లో డి పి ఆర్ ఓ సంపత్ కుమార్, ఉట్నూర్ స్థానిక విలేకరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో భోజనం చేసిన జిల్లా కలెక్టర్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 29 ,( ప్రజాజ్యోతి )** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం కలెక్టరేట్ లో గల ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఆహారం బాగుందని సిబ్బందికి ప్రశంసలు తెలియజేశారు. ప్రజలకు అధికారులకు సిబ్బందికి ప్రతిరోజు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలని తెలిపారు.అనంతరం యుపిఐ ద్వారా కలెక్టర్ డబ్బులు చెల్లించారు.కలెక్టర్ తో పాటుగా అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో భోజనం చేశారు.

## ఉట్నూర్ మండలంలో పదిలో ఉత్తమ ఫలితాలు

**ఉట్నూర్ ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** పదవ తరగతి పరీక్షల ఫలితాలు బుధవారం వెల్లడైన ఫలితాలు మండలంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు వచ్చాయని ఉట్నూరు మండల విద్యాశాఖ అధికారి ఆశన్న తెలిపారు. మండలంలోని 24 పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 12 పాఠశాలలో 100% ఫలితాలు వచ్చాయని ఆయన తెలిపారు. చిన్న జీయర్ స్వామి గురుకులం, సన్ ఫ్లైన్ పాఠశాల, లిటిల్ ఫ్లవర్ పాఠశాల క్రీడా పాఠశాల, పులాజి బాబా పాఠశాల, ఉట్నూర్ ఆశ్రమ పాఠశాలలో 2, నర్సాపూర్ ఆశ్రమున్నత పాఠశాల, హస్నాపూర్, షాంపూ ర్, లాల్ టెక్డి డి, తదితర పాఠశాలలో విద్యార్థులు 100% ఉత్తీర్ణులయ్యారని మండల విద్యాశాఖ అధికారి ఆశన్న తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశ్రమ పాఠశాలల్లో 98.83 శాతం ఫలితాలు

**36 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత**

**సమిష్టి కృషితోనే ఫలితాల సాధన : డి.డి. అంబాజీ జాదవ్**



**ఉట్నూర్, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** పదవ తరగతి ఫలితాలు బుధవారం వెల్లడి కాగా ఈ ఫలితాల్లో ఉట్నూర్ ఐటీడీఏలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల పదోతరగతి విద్యార్థులు 98.83 శాతం ఫలితాలు సాధించారని జిల్లా గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టరు జాదవ్ అంబాజి తెలిపారు. బుధవారం పదవ తరగతి ఫలితాల వెల్లడి అనంతరం వివరాలను వెల్లడించారు. మొత్తం 48 ఆశ్రమ పాఠశాలల్లో 1600 మంది విద్యార్థులకు గాను 1582 మంది ఉత్తీర్ణులు అయ్యారని చెప్పారు. రెండు గిరిజన వసతి గృహాల్లో 74 మంది విద్యార్థు లకు గాను 72 మంది పాసయ్యారు , 6 బెస్ట్ ఆవైలబుల్ పాఠశాల లలో 126 మంది విద్యార్థులకు గాను 125 మంది ఉత్తీర్ణత సాధించారని వివరించారు. జిల్లాలోని 46 ఆశ్రమ పాఠశాలలకు గాను 36 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించారుని వెల్లడించారు. ఆశ్రమ బాలికల పాఠశాల నేరడి గొండ కు చెందిన పి షాలిని 568 మార్కులు, మడగూడ ఆశ్రమ పాఠశాలకు చెందిన నిస్తే దివ్య 567 మార్కులు, ఇంద్రవెల్లి ఆశ్రమ పాఠశాలకు చెందిన కుశీర భీంబాయి 563 మార్కులు సాధించారని తెలిపారు. కాగా ప్రాజెక్ట్ అధికారుల మార్గదర్శనం, పర్యవేక్షణలో ఉప విద్యా ధికారి , ఏ పీ ఓ, పి వి టి జి, ప్రధానోపాధ్యాయులు, ఏటి డి ఒలు , పి యం ఆర్ సి అధికారులు, ఉపాధ్యాయులు, వసతి గృహ శంక్షేమ అధికారుల సమిష్టి కృషితో ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. 100 శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యా యులను, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పివిటిసి ఏపీవో ఆత్రం భాస్కర్ ఐటీడీఏ విద్యాశాఖ ఉద్యోగులు ఐటీడీఏ డిడి అంబాజీ జాదవ్, ఏజెన్సీ డీఈవో గోడం చందన్ కు శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీవి టి జి ఏపీవో ఆత్రం భాస్కర్, జిల్లా క్రీడల అధికారి పార్థసారధి జిసిడి ఓ మెస్రం చాయ, గుండి కోఆర్డినేటర్ తొడసన్ దేవి రావు పర్యవేక్షణ అధికారి వేణుమాధవ్, తదితరులు పాల్గొన్నారు.

## పి ఎం సి జెడ్పిపిపి ఎస్ మస్కాపూర్‌కు ఎస్ఎస్సి లో 100% ఉత్తీర్ణత



**ఖానాపూర్ ఏప్రిల్ 29: (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్న పీఎం శ్రీ జెడ్పి పిఎస్ మస్కాపూర్ పాఠశాల 2026 సంవత్సరపు ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల్లో 100% ఫలితాలను నమోదు చేసింది. ఈ సంవత్సరం పరీక్షలకు హాజరైన 157 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులై పాఠశాల 100% ఫలితాన్ని సాధించడం విశేషంగా నిలిచింది.విద్యార్థులు ఉన్నత మార్కులతో ప్రతిభ చాటారు. 550కు పైగా మార్కులు సాధించిన వారు 12 మంది ఉండగా, 540కు పైగా 31 మంది, 500కు పైగా మార్కులు 85 మంది విద్యార్థులు సాధించారు.విషయాల వారీగా కూడా పాఠశాల విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. గణితంలో 4 మంది విద్యార్థులు 100/100 మార్కులు సాధించగా, సామాజిక శాస్త్రంలో ఒక విద్యార్థి 100/100 మార్కులు సాధించడం విశేషం.ఈ విజయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల కృషి కారణమని పాఠశాల వర్గాలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న ఈ పాఠశాల మరింత ఉన్నత ఫలితాలను సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మస్కాపూర్ హైస్కూల్ విద్యార్థిని చింతపండు లాస్య 573 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 29 ,( ప్రజాజ్యోతి ).** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మండలాల వారిగా మంజూరు ఇచ్చిన ఇండ్లు, నిర్మాణంలో ఉన్న ఇండ్లు, నిర్మాణం పూర్తి అయిన ఇండ్లకు సంబంధించిన వివరాలు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులందరూ, ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల వద్దకు వెళ్లి, వారితో మాట్లాడి ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసుకునేలా ప్రోత్సహించాలని చెప్పారు. లబ్ధిదారులకెవరికైనా ఇంటి నిర్మాణంలో అటవీ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ఇసుక సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ సమావేశం లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర హెచ్చరిక

**న్యూ ఢిల్లీ :** ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర హెచ్చరిక చేశారు. ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించి దౌత్య మార్గంలో త్వరితగతిన పరిష్కారం లభించకుంటే అమెరికా కఠిన వైఖరిని తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈమేరకు సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. ట్రంప్ అసాల్ట్ రైఫిల్‌ను పట్టుకున్న సీన్‌తో పాటు 'నో మోర్ మిస్టర్ నైస్ గై' (ఇకపై మంచివాడిలా ఉండను) నినాదం కలిగిన ఫొటోను తన పోస్ట్‌కు జతపరిచారు. ఇరాన్–అమెరికా చర్చల ప్రక్రియలో వేగం లోపించడంపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ కలిసికట్టుగా నిర్ణయాలను తీసుకోలేకపోతోందని ఆయన మండిపడ్డారు. అమెరికాతో ఒప్పందాన్ని ఖరారు చేసే సమర్థత ఇరాన్ పాలకుల్లో లేదని విమర్శించారు. అణు నిరాయుధీకరణ ఒప్పందంపై ఎలా సంతకం చేయాలో కూడా ఇరాన్ పాలకులకు తెలియదని ట్రంప్ ఎద్దేవా చేశారు. ఇరాన్‌ను పాలిస్తున్న వాళ్లు త్వరగా బుద్ధి తెచ్చుకుంటే మంచిదని హితవు పలికారు.అమెరికా ప్రతిపాదనలను వ్యతిరేకిస్తే తీవ్ర పర్యవసానాలుఅమెరికా చేస్తున్న ప్రతిపాదనలను వ్యతిరేకించడాన్ని ఇరాన్ కొనసాగిస్తే తీవ్ర పర్యవసానాలు ఉంటాయనే సంకేతాలను ఇచ్చేలా ట్రంప్ తాజా హెచ్చరిక ఉందని పరిశీలకులు అంటున్నారు. అణ్వస్త్ర కార్యక్రమంపై గతంలో అమెరికా – ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందం స్థానంలో కొత్త ఒప్పందాన్ని అమల్లోకి తేవాలనే పట్టుదలతో ట్రంప్ ఉన్నారు. పాత ఒప్పందం సమగ్రంగా లేదని, దానివల్ల అంతర్జాతీయ భద్రతకు సరైన హామీ లభించడం లేదని ట్రంప్ గతంలో చాలాసార్లు చెప్పారు. నేరుగా అణ్వస్త్ర కార్యక్రమంపై సంప్రదింపులకు ఇరాన్ సిద్ధమైతే తప్ప, చర్చల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లే ప్రసక్తే లేదని ఇటీవలి అమెరికా ప్రెసిడెంట్ తేల్చి చెప్పారు. ఇరాన్ పతనం అంచున ఉండబట్టే, హర్మూజ్ జలసంధిని వీలైనంత త్వరగా తిరిగి తెరవాలని తమపై ఒత్తిడి చేస్తోందని ట్రంప్ తాజాగా వ్యాఖ్యానించారు. ఒకవేళ అణ్వస్త్రాలను పొందడంలో ఇరాన్ విజయవంతమైతే ప్రపంచమంతా దానికి బందీగా మారిపోతుందని ఆయన హెచ్చరించారు.సైన్యం ఉపసంహరణకు, వైమానిక దాడులకు నోఫిబ్రవరి 28 నుంచి ఇరాన్‌తో సైనిక ఘర్షణను సాగదీస్తున్న పర్యవసానంగా అమెరికాపై ప్రాంతీయ, అంతర్జాతీయ ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌తో దీర్ఘకాలిక ఆర్థిక ఘర్షణకు అమెరికా ప్రభుత్వం సిద్ధమవుతోందని ఓ అమెరికన్ మీడియా సంస్థ కథనాన్ని ప్రచురించింది. ఈ వ్యూహంలో భాగంగానే ఇరాన్ ఓడరేవుల ముట్టడిని అమెరికా నౌకాదళం కొనసాగిస్తోందని తెలిపింది. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు, చమురు ఎగుమతులకు అంతరాయం కలిగించాలనే ప్లాన్‌తో అమెరికా ఉందని పేర్కొంది. ఇరాన్ ఓడరేవుల ముట్టడిని ఇకపైనా కొనసాగించేందుకు ప్రణాళికలను రెడీ చేయాలని తన టీమ్‌ను ట్రంప్ ఆదేశించినట్లు ఆ కథనంలో ప్రస్తావించారు. గల్ఫ్ ప్రాంతం నుంచి అమెరికా సైన్యం ఉపసంహరణకు కానీ, మళ్లీ ఇరాన్‌పై వైమానిక దాడులను ప్రారంభించడానికి కానీ ట్రంప్ మొగ్గు చూపడం లేదని మరొక అమెరికన్ మీడియా సంస్థ కథనాన్ని పబ్లిష్ చేసింది. వాటికి బదులుగా తక్కువ రిస్క్, ఎక్కువ ఎఫెక్ట్‌తో కూడిన ఇరాన్ ఓడరేవుల ముట్టడికే అమెరికా సర్కారు మొగ్గు చూపుతోందని తెలిపింది. ఆర్థికంగా ఇరాన్‌ను బలహీనపర్చి దారికి తెచ్చుకోవాలనే ప్లాన్‌తో ట్రంప్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## బంగాల్ రెండో విడత ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదు

**బెంగాల్ :** బంగాల్ రెండో విడత ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటల వరకు 90 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు. ఇంకా క్యూలైన్లలో అనేక మంది ఓటర్లు నిల్చున్నారు.ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ కొనసాగనుంది. కలకత్తా, హౌడా, హుగ్లీ, ఉత్తర, దక్షిణ 24పరగణా వంటి కీలక జిల్లాల్లోని 142 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఓటింగ్ కోసం 41 వేలకుపైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికలసంఘం సిద్ధం చేసింది. ప్రతీ పోలింగ్ కేంద్రం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రత్యక్ష నిఘా పెట్టనున్నట్లు ఈసీ తెలిపింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని హింస జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఈసీ భద్రత కట్టుదిట్టం చేసింది. మే 4న బంగాల్‌తోపాటు అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రకటించనున్నారు

## హృదయ శ్వాస పునరుద్ధరణపై అవగాహన

**కొడంగల్ :** సిపిఆర్ పై అవగాహన కార్యక్రమంను బుధవారం ప్రభుత్వ నర్సింగ్ కళాశాల యందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లిల్లీ మేరీ కార్డియోపల్మనరీ రిసక్సేషన్ (సి. పి. ఆర్) పై మాట్లాడుతూ దేశంలో ప్రతి ఏటా లక్షమందిలో 4,280 మంది సడెన్ కార్డియాక్ అరెస్టుతో మరణిస్తున్నారని, వీటి శాతాన్ని తగ్గించేందుకు సిపిఆర్ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని లిల్లీ మేరీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లిల్లీ మేరీ మాట్లాడుతూ హఠాత్తుగా కుప్పకూలటం, అపస్మారక స్థితికి వెళ్లడం, శ్వాస అందకపోవడం, నాడీ కొట్టుకోకపోవడం, ఛాతిలో నొప్పి తదితర లక్షణాలు గుండెపోటుకు దారితీస్తాయని, సడన్ కార్డియాక్ అరెస్టుకు గురైతే రెండు చేతులతో సిపిఆర్ ప్రక్రియ చేపట్టి బతికించవచ్చన్నారు. బలముగా, వేగముగా చాతి మధ్యలో నిమిషానికి 100 నుంచి 120 సార్లు ఐదు సెంటీమీటర్ల లోతులో మర్దన చేయడాని సిపిఆర్ అంటారన్నారు. ఆకస్మికంగా వచ్చే కార్డియాక్ అరెస్టుతో రాష్ట్రంలో ఏడాదికి 24 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారని, కార్డియాక్ అనేది సమయము, సందర్భము, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఎవరికైనా సడన్ కార్డియాక్ అరెస్టు వచ్చే ప్రమాదం ఉందని ప్రిన్సిపల్ హెచ్చరించారు. అయితే సకాలంలో సిపిఆర్ చేయటం వల్ల వీరి ప్రాణాలు కాపాడటం సాధ్యమవుతుంది సూచించారు. సడన్ కార్డియాక్ అరెస్టు, హార్ట్ స్ట్రోక్లు పెరుగుతున్నాయని కండ్ల ముందే ప్రాణాలు కోల్పోతున్నారని ప్రిన్సిపల్ గుర్తు చేశారు. అయితే సిపిఆర్ చేయటం వల్ల చనిపోయే వారి సంఖ్యను తగ్గించే అవకాశం ఉందని లిల్లీ మేరి వివరించారు. ప్రస్తుతం కార్డియాక్ అరెస్టు అయిన ప్రతి పదిమందిలో ఒకరు మాత్రమే బ్రతుకుతున్నారని, సిపిఆర్ సకాలంలో చేస్తే కనీసం ఐదుగురిని బ్రతికించుకునే అవకాశం ఉంటుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్నాయని లిల్లీ మేరి ఉదహరించారు. అనుకోని ప్రమాదాలు, దుర్ఘటన జరిగినప్పుడు మనిషి సైకలాజికల్ షాక్ కి గురవుతాడని, ఈ సమయంలో హృదయస్పందనలో తేడా వస్తుందని, గుండెలయతప్పి ఆగిపోతుందని, అలాంటి సమయంలో మనిషి స్పందించడని, శ్వాస ఆగిపోతుందని, ఆ సమయంలో గుండె కొట్టుకునేలా ఛాతి మీద పదే పదే ఒత్తిడి చేయడం, నోటి ద్వారా కృత్రిమ శ్వాస అందించడం వల్ల గుండె, ఊపిరితిత్తులు తిరిగి పెంచేస్తాయని దీన్నే సిపిఆర్ అంటారని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరి తెలిపారు. దీన్ని తెలుగులో హృదయ శ్వాస పునరుద్ధరణ అని అంటారని లిల్లీ మేరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమమునకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా ను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు

**హైద్రాబాద్ :** నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ డాక్టర్ శోభా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా వందలాది మంది యువతకు ఉపాధి మార్గాలు దొరకడం సంతోషకరం.ఈ జాబ్ మేళాలో ఇంజినీరింగ్, గ్రాడ్యుయేషన్, ఫార్మసీ, పారా మెడికల్ వంటి వివిధ రంగాల నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అప్లై చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు నేరుగా ఇక్కడే ఆఫర్ లెటర్లు అందజేయడం జరిగింది. ఉద్యోగాల కోసం ఎక్కడెక్కడో వెతుక్కునే బదులు, ఇటు యువతకు, అటు కంపెనీలకు ఒకే వేదికపై పరిష్కారం లభించింది.నేటి యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు లేదా పబ్లిక్ సెక్టార్ మీదనే ఆధారపడకుండా, తమ ప్రతిభతో స్టార్టప్‌ల ద్వారా ఉద్యోగ ప్రదాతలుగా మారాలి. మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు 'స్టార్టప్ ఇండియా', 'స్టాండప్ ఇండియా' వంటి పథకాలతో యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం 'ముద్రా యోజన' ద్వారా మోదీ ప్రభుత్వం అపారమైన అవకాశాలు కల్పించింది.ఉద్యోగాల కోసం వేచి చూసే స్థాయి నుంచి, ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి దేశ యువతను ఎదిగేలా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. డాక్టర్ శోభా ఫౌండేషన్ వారు ఇటువంటి అర్థవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.మహిళలకు రిజర్వేషన్లు కల్పించేలా మరోసారి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి, దానిని అమలు చేసి తీరుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టంగా చెప్పారు.

## కడెం ప్రాజెక్టును సందర్శించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 29 ,( ప్రజాజ్యోతి ).**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం సాయంత్రం కడెం ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆపరేటింగ్ రూమ్ ను పరిశీలించారు. ప్రాజెక్టు కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం, ప్రస్తుత నీటిమట్టం, ఆయకట్టు, ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న సాగునీరు, తదితర వివరాలను అధికారులను కలెక్టర్ అడిగారు. ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. భద్రత చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ఉండాలని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటినుంచే, ముందస్తు ప్రణాళికల ప్రకారం వరదలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాకాలం అధికారులు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ప్రాజెక్టు గేట్ల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ వెంకట రాజేంద్రప్రసాద్, ఈఈ ప్రవీణ్ కుమార్, డిఈ వీరన్న, తహసిల్దార్ ఖాజా మొయినుద్దీన్, ఎంపీడీవో సునీత, సర్పంచ్ విజయ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్



**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్ లక్ష్మణ చాంద మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న దృశ్య వడదెబ్బ గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి తెలియజేశారు. అదేవిధంగా ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్ ప్యాకెట్స్ ను ఆశాల వద్ద అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అర్హులైన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు.అర్హులైన పిల్లలందరికీ సకాలంలో టీకాలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పవయాన్, డిప్యూటీ జిల్లా విస్తరణ మరియు మీడియా అధికారి బారె రవీందర్, వైద్యులు ప్రత్యూష, రాణా ప్రతాప్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.